# కామారెడ్డి ఎమ్మెల్యే పై దాడికి యత్నించిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**– ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్**





**ఈకాలం, ఆదిలాబాద్**
కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పై దాడికి ప్రయత్నించిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ డిమాండ్ చేశారు. శనివారం ఆదిలాబాద్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో బీజేపీ నాయకులపై దాడులు ఒక ఫ్యాషన్‌లా మారిపోవడం అత్యంత ఆందోళనకరమని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధులపై దాడి చేయడం అనేది చట్ట విరుద్ధమే కాకుండా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. హిందువులు పూజలు చేయడం, హిందూ భక్తి గీతాలు వినిపించడం కూడా తప్పుగా చూపించే పరిస్థితి రాష్ట్రంలో నెలకొనడం దురదృష్టకరమని అన్నారు. ప్రతి ఒక్కరికీ తమ మతాచారాలు స్వేచ్ఛగా ఆచరించే హక్కు రాజ్యాంగం కల్పించిందని స్పష్టం చేశారు. రాష్ట్ర పోలీసులు చట్టం, శాంతి భద్రతలను కాపాడే బాధ్యతను నిష్పాక్షికంగా నిర్వర్తించాలని, ఎలాంటి పక్షపాతం లేకుండా వ్యవహరించాలని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని, కాంగ్రెస్ పార్టీ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వేద వ్యాస్, కృష్ణ యాదవ్, సతీష్, పోశాలు, గంట జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

**– భాద్యతలు స్వీకరించిన మున్సిపల్ ఛైర్పర్సన్ బండారి అనూష**

**ఈకాలం, ఆదిలాబాద్**
పట్టణంలోని 49 వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ గా భాద్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇకపై ప్రతి రోజు వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ సమస్యలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తానని, తన దృష్టికి, కౌన్సిలర్ల దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియచేశారు. ప్రాధాన్య క్రమంలో ఇక్కట్లను దూరం చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ రోహిత్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆత్మ ఛైర్మెన్ సంతోష్ రావు, మున్సిపల్ కమిషనర్ రాజు, అధికారులు,



కార్యాలయ ఉద్యోగులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, పుర ప్రముఖులు, వివిధ సంఘాల నేతలు చైర్ పర్సన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# రిక్షా కాలనీ కౌన్సిలర్ ను సన్మానించిన కాలనీవాసులు







**ఈకాలం,ఆదిలాబాద్**
భారీ మెజార్టీతో గెలుపొందిన రిక్షా కాలనీ కౌన్సిలర్ స్వాతి మంగేష్ దేవతాడే ని సన్మానిస్తున్న కాలనీవాసులు శనివారం ఘనంగా సన్మానించారు. అనేక ఏళ్లుగా ప్రజాసేవ చేస్తూ ప్రజల మన్నలు పొంది ఇటీవలి మున్సిపల్ ఎన్నికలలో భారీ విజయం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ స్వాతి మంగేష్ దేవతాడే మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం ప్రజల సలహాలు,సూచనలు పాటిస్తూ ముందుకుసాగుతామని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ మునిసిపల్ ఎన్నికల్లో తప్పు చేసి కాంగ్రెస్ పార్టీపై నెట్టి వేయడం సరైన పద్ధతి కాదు

**– బీసీ జిల్లా అధ్యక్షులు కందూరి అయిలయ్య మాజీ సర్పంచ్**





బిఆర్ఎస్ పార్టీ వాళ్లే మున్సిపల్ ఎన్నికల్లో తప్పుచేసి కాంగ్రెస్ పార్టీపై నటి వేయడం సరైన పద్ధతి కాదని బిసి జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ కందుకూరి ఐలయ్య అన్నారు. గజ్వేల్ లో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వారం రోజుల క్రితం గజ్వేల్ మున్సిపాలిటీ ఎలక్షన్ల భాగంగా టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన కార్నల్ మీటింగ్ ఆర్ అండ్ ఆర్ కాలనీ లో ఆర్ అండ్ ఆర్ కాలనీవాసులు 7 8 9 10 11 12 వార్డులకు సంబంధించి హరీష్ రావు కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేస్తే అక్కడ ఆర్ అండ్ ఆర్ వాసులు పది సంవత్సరాల పరిపాలనలో మాకు ప్యాకేజీ ఇవ్వకపోగా మమ్మల్ని తీసుకువచ్చి గజ్వేల్ లో పడేసి మాకు ఎటువంటి సౌకర్యాలు కల్పించక పోగా మళ్లీ ఏ మొహం పెట్టుకుని హరీష్ రావు గారు ఓట్లు అడగడానికి వస్తున్నారని ఘర్షణ వాతావరణం నెలకొంది అందులో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీరేం చేస్తారు మీ అంతు చూస్తాం ఇలా చేస్తే అని దౌర్జన్యాలకు దిగి వార్నింగ్ ఇంకా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే వాళ్లు చెప్పులు విసిరేయడం జరిగింది అది ఘర్షణ వాతావరణం లో టిఆర్ఎస్ వారిపై కాంగ్రెస్ నాయకులు అక్రమ కేసులు పెట్టారని నిన్న ఒక టిఆర్ఎస్ చేయడం సిగ్గుచేటు 10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎన్ని అక్రమ కేసులు నేను నిరూపించడానికి సిద్ధం అన్ని అక్రమాలు అక్రమ కేసులు పెట్టిన టిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు తగుదునమ్మా అని వెనుకటికి ఒక సామెత మొగున్ని కొట్టి మొర పోయిందట భార్య మీ ఆంటీ వంటి వ్యక్తి ఇప్పటికైనా అబద్దాల అక్రమ కేసులపై మాట్లాడడం మానుకోవాలని హెచ్చరించడం జరిగింది అలాగే పది సంవత్సరాల పరిపాలనలో దళిత బంధు ఎగ్గొట్టినారు. దళిత ముఖ్యమంత్రిని చేయలేదు నిరుద్యోగ భృతి ఎగ్గొట్టినారు దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తానని ఎగ గోట్టినారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో ఏం చేస్తలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మీరు పది సంవత్సరాలు చేశారు ఈ రెండేళ్ల సంవత్సరాల్లో నియంత అభివృద్ధి జరగాలంటే ఎలాగో చెప్పాలి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో ఆరోగ్యరెంటీల సంక్షేమ పథకాలలో మహాలక్ష్మి లో ఉచిత బస్సు ప్రయాణం సన్న బియ్యం 200 యూనిట్ల ఉచిత కరెంటు రెండు లక్షల రైతు రుణమాఫీ ఈ దాప మాఫీ కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నో సంక్షేమ పథకాలలో సక్సెస్ అయినం అది చూడబుద్ధి గాని కొంతమంది టిఆర్ఎస్ నాయకులు ఇలా అర్థరహితం లేని ఆరోపణలు చేస్తున్నారు.

## బీసీల రాజ్యాధికారమే

# మా లక్ష్యం...

- మహబూబాబాద్ నుంచి టిఆర్పి జెండా ప్రతి గ్రామంలో ఎగురవేస్తం!
- మహబూబాబాద్ జిల్లా నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీలో భారీ చేరికలు..





తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి )రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సమక్షంలో మహబూబాబాద్ జిల్లా నుండి కొండా వెంకన్న,ఊడుగుల ఐలయ్య, పులిగుజ్జు రామ్మూర్తి ముదిరాజ్, రాజేష్ యాదవ్, రాజేష్ ముదిరాజ్ పలువురు నాయకులు, కార్యకర్తలు ఘనంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లన్న స్వయంగా పార్టీ కండువా కప్పి కొత్త సభ్యులను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ ఇంతకాలం ఇతర పార్టీలలో సేవలందించినప్పటికీ, బీసీల హక్కుల కోసం నిబద్ధతతో పోరాడుతున్న మన బీసీ పార్టీ అయిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై చేరుతున్నామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో గ్రామ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై పోరాటం మరింత వేగవంతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు టి ఆర్ పి పార్టీ బలోపేతానికి మహబూబాబాద్ జిల్లా నుండి బలమైన అడుగు పడిందని నాయకులు తెలిపారు.

# 2.40 లక్షల విలువగల ఫర్నిచర్ అందజేసిన... రానే పరిశ్రమ





సామాజిక భాద్యతలో భాగంగా రాణే (మద్రాస్) లిమిటెడ్ బి సి డి ప్రజ్ఞాపూర్ వారి ఆధ్వర్యంలో సుమారు 2.40 లక్షల విలువ గల 8 లంచ్ టేబుల్స్, 16 బెంచెస్ మరియు 4 ఫైల్ రాక్స్ లను టీజీ ఎస్డబ్ల్యూఆర్ఎస్ బాయ్స్ ప్రేజ్ఞాపూర్ స్కూల్ నందు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్లాంట్ హెడ్ శ్రీ జి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ పాఠశాలలో సరియైన మౌలిక వసతులు కల్పించినట్లయితే పిల్లలు తమ చదువుల పట్ల ఎంతో శ్రద్ధతో చదివి వారు ఉన్నత శిఖరాలను అందుకుంటారని కొనియాడారు. చదువుతో పాటు పిల్లలు ఆటల పోటీలలో పాల్గొని శారీరక శ్రమతో మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చు అని అన్నారు, అలాగే స్కూల్ లో ఉన్నటువంటి పలు సౌకర్యాల గురించి పిల్లలను అడిగి వారికి కావలసిన ఇతర అవసరాలను ముందు ముందు పరిశీలించి వీలైనంత వరకు సహాయం చేస్తామని తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ ఆర్ మేనేజర్ శ్రీ వీర్ భద్రయ్య గారు మాట్లాడుతూ పిల్లలందరూ, పాఠశాలలో సరియైన వసతులు కల్పించినట్లయితే విద్యార్థులకు చదువులపై మరింత శ్రద్ధతో చదువుకొని జీవితంలో ఉన్నతులుగా ఎదగడానికి దోహదపడునని ఆకాంక్షించారు. అలాగే ముందు ముందు కంపెనీ తరుపున మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతామని తెలియజేసినారు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ శ్రీనివాస్ గారు కంపెనీ చేస్తున్న సేవలను కొనియాడుతూ ముందు ముందు మరిన్ని సేవలను చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరుతూ, ఈ స్కూల్ లో చదివే పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ మరింత నాణ్యమైన విద్యను అందిస్తామని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ డి భిక్షపతి, హెచ్ ఆర్ డిప్యూటీ మేనేజర్ కె. సురేందర్ రెడ్డి, హెచ్ ఆర్ ఎగ్జిక్యూటివ్ వై. వేణు కుమార్, ప్రొడక్షన్ హెడ్ శ్రీనివాస్, సేఫ్టీ హెడ్ వి యస్ దామోదర్, వైస్ ప్రిన్సిపాల్ సూర్యారావు, కృష్ణారెడ్డి యూనియన్ మెంబర్స్ ఎస్ కే సాజిద్, శ్రీనివాస్ మరియు ఇతర స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

